క్లుప్తంగా

బహుజనులు ఏకం కావాలి



నర్సంపేట : బహుజనులంతా ఏకమై రాజ్యాధికారమే లక్ష్యంగా కృషి చేయాలని బీఎస్పీ నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్‌కుమార్ అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట మండలం పత్తినాయక్ తండాకు చెందిన పలువురు గురువారం మదన్‌కుమార్ సమక్షంలో బీఎస్పీలో చేరారు. బీఎస్పీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

మైసమ్మకు ప్రత్యేక పూజలు



రాయపర్తి : మండలంలోని మైలారంలో గురువారం పెద్ద మైసమ్మతల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, ఎంపీటీసీ గాడి పెల్లి వెంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్నేహితుల చేయూత



దుగ్గొండి : మండలంలోని చాపలబండకు చెందిన యాదగిరి రాజుకుమార్ ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందాడు. కాగా, ఆయన చిన్ననాటి మిత్రులు సాయం చేసి చేయూతనిచ్చారు. రూ.1,72,500 జమచేసి రూ.1.60లక్షలను రాజుకుమార్ చిన్నారి కూతురు సరయశ్రీ పేరున బ్యాంక్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్‌ను అందజేశారు. మిగతా రూ.12,500లను రాజుకుమార్ తండ్రికి ఖర్చుల నిమిత్తం గురువారం అందజేశారు. దీంతో వీరిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో మిత్రులు సింగతి కార్తిక్, సింగనబోయిన శ్రీశైలం, ఎడెల్లి రజినీకర్‌రెడ్డి, ఎడెల్లి అశోక్‌రెడ్డి, కురంగడ్ల రాజు, పలువురు మిత్రులు పాల్గొన్నారు.

పరామర్శ



రాయపర్తి : మండల కేంద్రానికి చెందిన వెలిసోజు జయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. కాగా, గురువారం బాధిత కుటుంబ సభ్యులను బీఆర్‌ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ నర్సయ్య, బాబు, రమేష్, వెంకన్న, చందు సతీష్, రవి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



చెన్నారావుపేట : మండలంలోని సూర్యాపేటతండాకు చెందిన ధరావత్ వెంకట్రామ్(55) అనారోగ్యతో గురువారం మృతిచెందాడు. కాగా, వెంకట్రామ్ మృతదేహంపై ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.15,000 ఆర్థికసాయం అందజేశారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన ధరావత్ మాన్య ఇటీవల కిడ్నీ సమస్యలతో మరణించాడు. బాధితకుటుంబానికి రూ.5,000 సాయం అందించారు. సర్పంచ్ ధరావత్ కిషన్, ఎంపీటీసీ శ్రీను, ఉప సర్పంచ్ శోభన్, ఖాదర్‌పేట సర్పంచ్ అనుముల కుమారస్వామి, బాలు, రెడ్యా, భాస్కర్ ఉన్నారు.

కేసు నమోదు

నెక్కొండ : అక్రమంగా గుడుంబాను తరలిస్తున్న మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ జానీపాషా గురువారం తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ.. మండలంలోని టీకుల కుంట(టీకే) తండా పరిధిలోని ఇందియా తండాకు చెందిన గుగులోత్ బాలి స్థానిక బస్‌స్టాండ్ సమీపంలో బ్యాగ్‌తో అనుమానస్పదంగా కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బ్యాగ్‌ను తనిఖీ చేయగా సుమారు 40 లీటర్ల గుడుంబా లభ్యమైంది. దీంతో గుడుంబాను స్వాధీనం చేసుకొని, బాలిని అరెస్టు చేశామన్నారు. కొంతకాలంగా ఆమె గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. అక్రమంగా గుడుంబాను తయారీకి, విక్రయాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోవాలి



నెక్కొండ: ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు



గీసుకొండ: గొర్రెకుంటలో..

● సీఐ హథీరాం నాయక్

నెక్కొండ : ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రలోభాలకు లొంగి దుర్వినియోగం చేయొద్దని నెక్కొండ సీఐ హథీరాం నాయక్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలోని రెడ్లవాడ గ్రామంలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మద్యం, నగదుకు ఓట్లు అమ్ముకోవద్దని, ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. స్వేచ్ఛాయుత, శాంతియుత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. నియమ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించేందుకు పార్టీలు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై షేక్ జానీపాషా, బీఎస్ఎఫ్ బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్

గీసుకొండ : మండలంలోని సమస్యాత్మక గ్రామాలు ఎలుకుర్తి, కొమ్మాల, వంచనగిరి, గొర్రెకుంటలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని కోరుతూ పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. గీసుకొండ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ, ఎస్సైలు వెంకన్న, శ్వేత, బీఎస్ఎఫ్ ఎస్సైలు మదన్, రాంతో పాటు వంద మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కవాతులో పోలీసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

పర్వతగిరి : కాంగ్రెస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు అన్నారు. మండలంలోని చింతనెక్కొండ గ్రామం నుంచి నియోజకవర్గ ఎల్‌డీఎం ఇన్‌చార్జ్ కుందూరు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మాజీ ఏఎంసీ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లెపాటి శాంతిరతన్ రావు, బీజేపీ మండల యూత్ అధ్యక్షుడు వీరారపు యాకుబ్‌రెడ్డి, సీనియర్ నాయకులు బోనాల వెంకన్నతో పాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి నాగరాజు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాగరాజు

‘చల్లా’ను గెలిపించాలని రోడ్ షో

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మరోసారి గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం రోడ్ షో నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు సుంకరి శివ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీగా వెళ్లి ప్రచారం చేశారు. నాయకులు గోలి రాజయ్య, కొమ్ముల కిషోర్, బాబు, నాసం మల్లయ్య, బొల్లం రాజయ్య, పిట్టల రాజు, ఎలిగేటి కిష్టయ్య, కోటి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి శాయంపేట ఎంపీటీసీ

గీసుకొండ మండలంలోని శాయంపేటహవేలి ఎంపీటీసీ కాయిత భిక్షపతి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో గురువారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. హనుమకొండలోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ కండువా కప్పి భిక్షపతిని బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, నాయకులు రడం భరత్, ముంత రాజయ్య, లెనిన్ గౌడ్, గాజర్ల గోపి పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రభాకర్

నెక్కొండ : మండలంలోని దీక్షకుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాలల హక్కులు, చట్టాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాలబాలికలు చైల్డ్‌లైన్–1098, డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. హెచ్‌ఎం హేమమాలిని, ఉపాధ్యాయులు కరుణ, కృష్ణవేణి, రమేష్, కొమురయ్య, హరికృష్ణ, సంపత్, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించాలి

నల్లబెల్లి : శనిగరం శివారులో సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయిన రైతులకు పరిహారం అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి కోరారు. అన్నారు. ఈ మేరకు సీపీఎం నాయకుల ప్రతినిధుల శనిగరం శివారులో ఎండిపోయిన పంట పొలాలను గురువారం పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ రాజేష్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు కడియాల వీరాచారి, కోరబోయిన కుమారస్వామి, వక్కల శివ, వక్కల రమేష్, జునికల గోపాల్, గాదె అమరేందర్, ఇస్లావత్ రవి, కడియాల మనోహర్, బొడిగె సమ్మయ్య, సారయ్య, ఉపేందర్, రవి, శ్రీను, సాంబయ్య, చందు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం



నర్సంపేట: ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట: ప్రచారం చేస్తున్న పావని

నర్సంపేట : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 23, 24డివిజన్‌లలో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించడానికి సబ్బండ వర్గాలు ఒకే తాటిపైకి వస్తున్నారన్నారు. అలాగే 13, 18, 19, 20వార్డుల లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేపట్టారు. మాదాసి రవి, వేముల సారంగంగౌడ్, గొర్రె నవీన్, నాంపల్లి వెంకటేశ్వర్లుగౌడ్, మాజీ వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

దొంతిని అధిక మెజార్టీతో గెలిపించాలి

చెన్నారావుపేట : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్, సర్పంచ్ తూటి పావని, క్లస్టర్ బాధ్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సిద్దన రమేష్, తప్పెట రమేష్‌లతో పాటు పలువురు కోరారు.

ఖానాపురం : మండలంలోని గొల్లగూడెంతండా సర్పంచ్ గుగులోత్ తారమ్మ, కిషన్‌తో పాటు పలువురు, బుధరావుపేట గ్రామానికి చెందిన పలువురు గురువారం దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధరావుపేటలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, మాట్లాడారు.

బిట్స్‌లో వర్క్‌షాపు ప్రారంభం



నర్సంపేట రూరల్: నర్సంపేట మండలంలోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల (బిట్స్)లో ‘ప్రోగ్రామింగ్ ఎసెన్షియల్స్ ఇన్ పైథాన్’పై మూడురోజుల వర్క్‌షాపును ప్రిన్సిపాల్ హరిహరన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ జాఫర్‌పాషా మాట్లాడుతూ నూతన సాంకేతికతను అందించేందుకు, పైథాన్ ప్రోగ్రామింగ్‌కు సంబంధించి తన వంతు సహకారం అందిస్తామని వారు అన్నారు. డేటా సైన్స్ విభాగాధిపతి శ్రీధర్, ఏఓ సురేష్, అనిల్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

సంగెం : మండలంలోని కాట్రపల్లికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ చింతిరెడ్డి తిరుపతిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో భాగంగా ఇటీవల ఎస్సారెస్పీ కాల్వలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన ఎఫ్ఏ తిరుపతి రెడ్డి సంతాప సభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ పూలుగు సాగర్‌రెడ్డి, ఎంపీటీసీ గాయపు ప్రచుర్ణ భాస్కర్‌రెడ్డి, ఎఫ్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకల రవి, జిల్లా బాధ్యులు భిక్షపతి, రాజు, రమేష్, సత్యం, గణేష్, టీఏలు రమేష్, రాజు, చంద్రశేఖర్, సురేష్, సీఓలు విజయ్‌కుమార్, వివేక్, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు

ప్రభుత్వ పాఠశాలలో చోరీ

నర్సంపేట రూరల్: నర్సంపేట మండలంలోని భాంజీపేట ప్రభుత్వ పాఠశాలలో చోరీ జరిగిందని ఎస్సై చరణ్‌రాజ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. భాంజీపేట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల కోసం కంప్యూటర్ ల్యాబ్, ప్రొజెక్టర్‌ను ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చి చూసే సరికి ల్యాబ్ తలుపు తీసి కనిపించింది. అందులో ఉన్న ప్రొజెక్టర్, కంప్యూటర్, టీవీలు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. హెచ్‌ఎం రామ వెంకటనర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చరణ్ తెలిపారు.

ఆత్మలకు కొవ్వొత్తులతో నివాళి

గీసుకొండ : మండలంలోని మరియపురం నిర్మల హృదయవనంలో గురువారం రాత్రి ఆత్మల పండుగ సందర్భంగా మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ప్రతీ ఏటా నవంబర్ 2వ తేదీన క్రైస్తవ మతంలోని రోమన్ కేథలిక్‌లు ఆత్మల పండుగ పేరుతో మృతిచెందిన తమ కుటుంబ సభ్యుల ఆత్మలు దేవుడి సన్నిధికి చేరాలని వారి సమాధుల వద్ద ప్రార్థనలు చేస్తారు. త్రిశంకు స్వర్గంలో ఉన్న వారంతా దేవుడి సన్నిధిగి చేరాలంటూ కోరుకుంటారు. ఈ సందర్భంగా సర్పంచ్ అల్లం బాలిరెడ్డి సమాధుల ప్రాంతంలో మొక్కలను నాటగా, చర్చి ఫాదర్, సంఘం పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభువా ఆత్మలను కరుణించవా..

చెన్నారావుపేట : ప్రభువా ఆత్మలను కరుణించాలని, వారి ఆత్మలకు శాంతి నొసగాలని క్రైస్తవ భక్తులు సమస్త ఆత్మల(సమాధుల) పండుగ సందర్భంగా ప్రార్థనలు చేశారు. మండలంలోని చెన్నారావుపేట, తిమ్మరాయినిపహాడ్, నంబర్‌వన్ కాలనీ, సూర్యాపేటతండా, క్రీస్తునగర్, లింగగిరి, జోజిపేట గ్రామాల్లో క్రైస్తవులు మృతిచెందిన తమ పెద్దలను జ్ఞాపకం చేసుకుంటూ సమాధుల వద్దకు కుటుంబ సమేతంగా గురువారం వెళ్లారు. పూలతో అలంకరించి కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా పాస్టరేట్ చైర్మన్ సహోదర్, ఫాదర్ యాగారెడ్డి మాట్లాడుతూ.. మృతిచెందిన వారిని జ్ఞాపకం చేసుకోవాలని, దాన ధర్మాలు చేయడం ఆశీర్వాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్‌గౌడ్, పాస్టరేట్ సెక్రటరీ గోపు శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ అండ్ ఇవాంజలీజం సెక్రటరీ గట్ల రవీందర్, పెద్దలు కొండవీటి ప్రదీప్‌కుమార్, కిషోర్, యూత్ సెక్రెటరి గట్ల హనోక్, ట్రెజరర్ శంకేసి రంజిత్, సాంబయ్య, అరుణ్‌కుమార్, పంథా అనిల్, ప్రదీప్, కార్తీక్, జన్ను రవి, సునీల్,పృథ్వీ, నవీన్ ఉన్నారు.



చెన్నారావుపేట: తిమ్మరాయినిపహాడ్‌లో సమాధుల వద్ద ప్రార్థన చేస్తున్న కుటుంబీకులు



గీసుకొండ: మరియపురంలో..



చెన్నారావుపేట: ప్రార్థన చేస్తున్న గురువులు

సంక్షేమ పాలనే బీఆర్‌ఎస్ ధ్యేయం

● ఎమ్మెల్యే, నర్సంపేట అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : అందరికి సంక్షేమ ఫలాలు అందించడమే బీఆర్‌ఎస్ ధ్యేయమని ఎమ్మెల్యే, నర్సంపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయా మండలాల్లోని కాంగ్రెస్, బీజేపీ, ఎంసీపీఐకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, యువకులు గురువారం పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కాగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. నల్లబెల్లి మండలం గోవిందాపురం, కొండాపురం గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు, నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామ కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ముఖ్య నాయకులు, యువకులు, చెన్నారావుపేట మండలం పాపయ్యపేట నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంసీపీఐకి చెందిన పలువురు, దుగ్గొండి మండలం రేబల్లె గ్రామానికి చెందిన బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు తిక్క సుభాష్‌తో పాటు పలువురు నాయకులు, జీడికల్ గ్రామం ముదిరాజ్ యూత్ అసోసియేషన్ 30మంది యువకులు పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అలాగే ఖానాపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు మైల ఏకాంబరం, యూత్ నాయకులు కామాని ప్రశాష్, రావుల అనిల్, కోల రాజు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు.



నర్సంపేట: బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో పెద్ది

యువత భవిష్యత్ బాధ్యత నాదే..

దుగ్గొండి : నర్సంపేట నియోజకవర్గంలో యువతకు మంచి భవిష్యత్ ఇచ్చే బాధ్యత తనదే అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని జీడికల్, రేబల్లె గ్రామాలకు చెందిన యువకులు అధిక సంఖ్యలో గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచి ఎక్కువ సమయం రైతుల అభ్యున్నతి, వ్యవసాయ అభివృద్ధి కోసం కృషి చేశానన్నారు. గురుకుల పాఠశాలలు, మెడికల్ కళాశాల తీసుకువచ్చానని గుర్తు చేశారు. ఉద్యాన పరిశోధన స్థానం వచ్చినందున దానికి అనుసంధానంగా ఉద్యాన యూనివర్శిటీ వస్తుందన్నారు. యువత భవిత కోసం ఈ ప్రాంతంలోనే పెద్ద ఎత్తున ఇండస్ట్రీస్ ఏర్పాటుతో పాటు ఐటీ పరిశ్రమలు తీసుకువచ్చి వారికి ఉపాధి కల్పిస్తానని ఆయన అన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ పాన్నం మొగిలి, యూత్ కన్వీనర్లు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, శానబోయిన రాజుకుమార్, పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, తోకల నర్సింహారెడ్డి, కాట్ల భద్రయ్య, కంచరకుంట్ల శ్రీనివాస రెడ్డి, శంకేసి కమలాకర్, రాంబాబు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



నర్సంపేట : ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఖానాపురం: ప్రచారం చేస్తున్న నాయకులు



పర్వతగిరి: ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నర్సంపేట : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 6వ వార్డులో కౌన్సిలర్ రామసహాయం శ్రీదేవిసుధాకర్, వార్డు అనుబంధ సంఘాల కమిటీ, 10వ వార్డులో కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, 1వ వార్డులో స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమలసదానందం, వార్డు ఇన్‌చార్జ్ గోనె యువరాజు, 7వ వార్డులో కౌన్సిలర్ మినుముల రాజు ఆధ్వర్యంలో, 13వ వార్డులో మాజీ ఎంపీపీ రుద్ర ఓంప్రకాశ్, 24వ వార్డులో కౌన్సిలర్ దార్ల రమాదేవి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

పర్వతగిరిలో..

పర్వతగిరి : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మూడో సారి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో రంగు కుమార్‌గౌడ్, మేడిశెట్టి రాములు, సోమేశ్వర్‌రావు, రాజు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో నర్సంపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు గురువారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సుదర్శన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ ఓటు అభ్యర్థించారు.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు హమాలీ యూనియన్ సభ్యుల మద్దతు

రాయపర్తి : మండలంలోని మొరిపిరాలకు చెందిన హమాలీ యూనియన్ సభ్యులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. గురువారం బీఆర్‌ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావును కలిశారు. అనంతరం వల్లపు భిక్షం, దొంతరబోయిన యాకయ్య, నేతావత్ రామోజీ బీఆర్‌ఎస్‌లో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహా నాయక్, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, గ్రామ ఇన్‌చార్జ్ వేముల రమేష్, గ్రామ అధ్యక్షుడు చేగూరి మల్లేష్, నాగపురి అశోక్‌గౌడ్, ఉపసర్పంచ్ ఏనుగ కుమార్, సర్పంచ్, ఎంపీటీసీలు సూదుల దేవేందర్, మూనావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

సంగెం : మండలంలోని నార్లవాయి, కృష్ణానగర్, చింతలపల్లి గ్రామాలకు చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. గురువారం హనుమకొండలోని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసంలో బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నార్లవాయి గ్రామం బీజేపీ నుంచి సింగిరెడ్డి రాజు, కాంగ్రెస్ నుంచి వార్డు సభ్యుడు మొలుగూరి కవిత యాకయ్య, నాయకులు మల్లయ్య, దామెర సుదర్శన్, మొగిలి, రాజు, చింతలపల్లి నుంచి వేల్పుల రవికుమార్, నాగరాజు, కార్తీక్, అశోక్, లక్ష్మణ్, రాజు, గద్దం వినయ్, బాషబోయిన మహేందర్, బొమ్మ రిశిత్ తదితరులు, కృష్ణానగర్ నుంచి వార్డు సభ్యుడు దోమల రాజ్‌కుమార్, నాయకులు రాజయ్య, రాయపురి రాజు, శ్రీనివాస్, మేకల ఐలయ్య, గోపతి మొగిలి, స్వామి, వేల్పుల దేవరాజ్ తదితరులు చేరారు.కార్యక్రమంలో సర్పంచ్ కోడారి మోహన్, ఉప సర్పంచ్ మాదినేని కోటి నాయకులు పాల్గొన్నారు.

‘మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే’



దుగ్గొండి: సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాష్



చెన్నారావుపేట: ప్రచారం చేస్తున్న నాయకులు

దుగ్గొండి : రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని నర్సంపేటలో పెద్ది గెలుపు ఎప్పుడో ఖాయమైందని బీఆర్‌ఎస్ నర్సంపేట నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ వి. ప్రకాష్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో గల పార్టీ కార్యాలయంలో గురువారం రాత్రి గ్రామ ఎన్నికల ఇన్‌చార్జ్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సంపేట ఎమ్మెల్యేగా పెద్ది గెలవడం ఖాయమని.. భారీ మెజార్టీ కోసం కార్యకర్తలు విస్తృతంగా పనిచేయాలన్నారు. పార్టీ పటిష్టత, గ్రామాలలో చేపట్టాల్సిన ప్రచార సరళిపై ఆయన పలు సూచనలిచ్చారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, డివిజన్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజుకుమార్, వివిధ గ్రామాల ఇన్‌చార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపునకు బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేసి పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని, మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ రాయిడి రవీందర్ రెడ్డి, మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, క్లస్టర్ బాధ్యులు బుర్రి తిరుపతి, తూటి శ్రీనివాస్, జున్నూతుల రాంరెడ్డి, జక్క అశోక్, కుండె మల్లయ్య, బాల్నె వెంకన్న, వీరారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.